# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

# పట్వారీ వ్యవస్థ వద్దు ధరణి ముద్దు

- నోట్లో మట్టి కొట్టేందుకు ప్రణాళిక
- హస్తం పార్టీ నేతలను తరిమి కొడుతామంటూ రైతన్నల హెచ్చరిక
- ధరణిని రద్దు చేస్తామంటూ కాంగ్రెస్ నేతల అక్కసు

## భూములు ఆగమైతయి..



కాంగ్రెస్సోళ్లు ధరణి తీసేస్తమంటున్నారు. ధరణి గిట్ల తీసేస్తే భూములు ఆగమైతయి. తహశీల్ ఆఫీస్‌ల మల్ల పాతరోజులే వస్తాయి. పటేల్ పట్వారీలను పెట్టి దోపిడి చెయ్యనింకె స్టార్ట్ చేస్తరు. ఇంక వాళ్ల సుట్టు తిరగనింకెనే సరిపోతది. పొలం ఒనర్‌కే తెల్వకుండా ఆఫీసుల రికార్డుల ఇష్టమొచ్చినట్లు దొంగ పట్టాలు చేసి తిప్పలు తిప్పలు పెడతారు. అప్పట్ల పట్టా కోసం నెలలు నెలలు తిరిగినా పనులయ్యేది కాదు. పైరవీకార్లకు పైసలిచ్చి ఆఫీసు చుట్టూ కాళ్ల చెప్పులరిగేలా తిరిగితే అప్పుడు తాసీల్దార్లు దయతలిస్తే గానీ పట్టా అయ్యేది కాదు. అంతేకాదు మన భూములను వేరెటోళ్లకి పట్టా చేసింది లేనిది తెల్సుకోవాలంటే తహశీల్ ఆఫీసుకు పోతేనే తెలుస్తుండె. ఇప్పుడు భూమి కొనడం, అమ్మడం అంటే ఇట్లే అయిపోతుంది. ధరణి వచ్చిన నుంచి రైతులకు షాన మంచిగయ్యింది. మీసేవలో స్లాట్ బుక్ చేసుకుంటే ఒక గంటల భూమి మన పేరుమీద పట్టా అవుతున్నది. ధరణి వల్ల భూమి పత్రాలు కూడా భద్రంగా ఉంటున్నయి. దాన్నుంచే రైతుబంధు పైసలు కూడా సక్రమంగా పడుతున్నాయి. అంతేకాకుండా రైతుకి గిట్ల ఎమ్మన్నై సచ్చిపోతే కూడా రూ. 5లక్షల రైతుబీమా ఇస్తున్నారు. నా సుట్టపోడు సచ్చిపోతే వారంల రూ.5 లక్షలు ఇచ్చింది గవర్నమెంటు. వాళ్లకి ఎంతో మంచిగయ్యింది. ధరణి పోతే ఇవ్వన్ని ఎల్లా వస్తాయి. కంప్యూటర్ల అన్నీ భద్రంగా ఉంటేనే ఇవ్వన్నీ సక్రమంగా వస్తున్నాయి కదా. ఇప్పుడు పాతపద్ధతి పెడితే మల్ల కష్టాలు వస్తాయి. కౌలుదారు/ అనుభవదారుల కాలం రికార్డుల పెడితే అన్నీ ఆగమైపోతాయి. కాస్తుల ఉన్న రైతులపై పట్టాదారుల పెత్తనం మల్ల వస్తది. పట్టాదారుగా మార్చుకోవాలంటే తల పాణం తోకకు వస్తది. పైరవీలకు పైసలియ్యాలె, అధికారులకు లంచాలియ్యాలె, మళ్లీ ఎన్నటి లెక్క గోస పడాలె. అదే ధరణి ఉంటే ఒక్కటే వేలిముద్రతో పట్టా పాసుపుస్తకం వచ్చేస్తది. మనకు తెల్వకుండా ఎవ్వరి పేర్ల కూడా మారదు. ధరణి ఉండాలంటే సీఎం కేసీఆర్ సారే మళ్లీ రావలె.

**- మణివర్ధన్‌రెడ్డి, గుంటిపల్లి, ఆత్మకూరు**

## పొలాల పంచాయితీలు మొదలైతాయ్..



తెలంగాణ ప్రభుత్వం రైతుల భూ సమస్యలు పరి ష్కరించడానికి ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చింది. రైతుల భూమి వివరాలు అన్ని పోర్టల్‌లోనే ఉండడంతో ఎంతో ఉపయోగపడు తుంది. ప్రతిపక్ష పార్టీలు అధికారంలోకి వస్తే ధరణిని తీసేస్తామంటు న్నారు. ధరణిని తీసేస్తే దళా రుల రాజ్యమే వస్తుంది. అంతే కాకుండా పొలాల పంచా యితీలు మొద లవుతాయి. ఆంధ్రా పాలనలో గ్రామాల్లో ఎన్నో భూసమస్యలు ఉంటుండే. కానీ తెలంగాణలో భూ సమస్యలు లేకుండా తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. సమస్యలు లేకుండా చేసేం దుకు ధరణిని తీసుకొచ్చి రైతులకు విముక్తి కలిగిం చింది. ప్రతిపక్షాల పార్టీల నాయకులు వ్యవసా యం చేసి ఉంటే వ్యవసాయంపై అవగాహన ఉండేది. అవగాహన రాహిత్యంతో మాట్లాడుతూ రైతులకు వెన్నుపోటు పొడిచేందుకు చూస్తున్నారు. ధరణి కొనసాగాలి, రైతుల దర్జాగా బతకాలంటే సీఎం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి. అందుకు రైతులోకం కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుంటాం.

**-శివారెడ్డి రైతు, అమ్మాయిపల్లి**

## వెనకటి కష్టాలు తప్పవు

కాంగ్రెస్ గారడి మాటలు నమ్మితే..వెనకటి కష్టాలు తప్పవని మనందరం గుర్తిం చాలి. ప్రజలు హస్తం గుర్తు కు ఓటు వేసేది లేదు.. కాం గ్రెస్ వచ్చేది లేదు. ఒక్క ప్పుడు కాలంలాక అస త్య ప్రచారాలన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. గతంలో రిజిస్ట్రేషన్ కావాలంటే రెవె న్యూ కార్యాలయం చుట్టూ దళారులను నమ్మి ప్రదర్శ నలు చేసేవాళ్లు.. ఉదయం టిఫిన్, చాయ్ తాపినప్పటి నుంచి రాత్రి బిర్యాని మందు తాగే వరకు దళారులకు ఖర్చులు పెట్టాల్సి వస్తుండే.. రైతులు, రెవెన్యూ అధికారుల మధ్య సంబంధాలు తో తెల్లకాగితాల మీద సంతకాలు పెట్టుకొని ఒకే సర్వేనంబర్ మీద డబుల్ పేర్లతో పట్టా పాస్ పుస్తకాలు తయారు చేస్తుండ్రే.. ప్రభుత్వం పొందాల్సిన లబ్ధి రాకుండా అనేక ఇబ్బందులకు గురవయ్యేవాళ్లు.. పట్టా పాస్‌బుక్ కోసం ఆఫీసుల చుట్టూ తిరుగాల్సి వస్తుండే.. ధరణి వచ్చిన తర్వాత లబ్ధిదారుడు రిజిస్ట్రేషన్ మ్యుటేషన్ ప్రక్రియ మొత్తం తాసిల్దార్ కార్యాలయంలోనే జరుగుతున్నది. నిజమైన పట్టాదారులను గుర్తించి ఆన్‌లైన్ చేయడం వల్ల రైతు బంధు, రుణమాఫీ, రైతు బీమా వంటి పథకాలను వినిమోగించుకోని రైతులు లబ్ధిపొందుతున్నారు.

**-పుట్ట శేఖర్ రెడ్డి (రైతు), వీపనగండ్ల, గ్రామం, మండలం**



## పారదర్శకత పెరిగింది



ధరణితో రావడంతో రైతుల కు పారదర్శకత పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ రికార్డులను తీసుకరావడం లో రైతులకు మేలు జరిగింది. భూముల వివరాలు పూర్తి భద్రతతోపాటు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. గ్రా మాల్లో మోసం చేసే దళా రుల కాలం చెల్లింది. ధర ణితో గ్రామాల్లో భూత గాదాలు లేకుండా రైతులు ప్రశాంతంగా ఉంటున్నారు. పంచాయతీలు చాలావరకు తగ్గిపోయాయి. ఈ పోర్టల్‌పై మాకు పూర్తి నమ్మకం ఏర్పడింది. రెవెన్యూ కార్యాలయం లో దళారుల దందా కనపడు లేదు. సామాన్యులకు కూడా ధరణిలో భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రోజే ఈ –పాసుబుక్‌తో పాటు భూమి ఆన్‌లైన్‌లోకి ఎక్కిందని సెల్‌ఫోన్‌కు సమాచారం కూడా వస్తుంది. గతంలో మాకు తెలవకుండానే మా భూములు లక్కునేవారని. ఈ ధరణిలో మేము వేలి ముద్రవేస్తేనే భూమి మార్పిడి జరుగుతుది. మా భూములకు భద్రత కల్పించిన నాయకుడు కేసీఆర్. కాంగ్రెస్ పార్టీ వస్తే పటేల్,పట్వారీ వ్యవస్థ లంచాలు, దళారులు మళ్ళీ పుడతారు. అలాంటి వారిని పొలిమెరలు దాటించాలి. మా బాగోగులు చూసేది కేసీఆర్ ఒక్కడే. రైతుల కష్టసుఖాలు తెలిసిన నాయకుడు కేసీఆర్ అడుగులో అడుగువేసి ముందుకు సాగుదాం. కారు గుర్తుకు ఓటువేదాం.

**-కృష్ణయ్యగౌడ్, మాజీ సర్పంచ్, ఖిల్లాఘణపురం**

## ధరణితో ఇబ్బందులు తొలగాయి



ధరణితో చాలా వరకు భూ సమస్యలు తొలగాయి. గత కాం గ్రెస్ ప్రభుత్వ హయాంలో భూ సమస్యలు పెరిగి దొరల చుట్టూ తిరిగేవారం. ధరణి పోర్టల్‌తో తమ భూమి అన్యక్రాంతం కాకుండా ఏ ఖాతాలో ఎంత భూమి ఉందో సులభంగా తెలుసు కోగలుగుతున్నాం. కాంగ్రెస్ పాలన వస్తే భూ కబ్జాలు పెరగడమే కాకుండా భూములను దొరల చేతిలోకి వెళ్లాయి. సీఎం కేసీఆర్ పేదోడి భూమి కబ్జాలు కాకుండా ధరణి పోర్టల్ వ్యవస్థను తీసుకొచ్చారు. ధరణిని తీసివేస్తే భూ కబ్జాలు పెరగడమే కాకుండా గ్రామాల్లో గతంలో మాదిరిగా ఘర్షణలు తలెత్తుతాయి. పొలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంటనే మ్యుటేషన్ కూడా అయిపోయి వారం, పది రోజుల్లో పట్టాదారు పాసు పుస్తకం ఇంటికి వచ్చి చేరుతున్నది. రిజిస్ట్రేషన్ అయి పోయిన వెంటనే అధికారులు ఈ-పాస్ బుక్ ఇస్తున్నారు. గతంలో రిజిస్ట్రేషన్ అయినా మ్యుటేషన్ కోసం అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు వెంటనే అన్ని జరిగిపోతున్నాయి. ఇలాంటి ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిన కేసీఆర్‌ను రైతులంతా రుణపడి ఉంటారు.

**-లక్ష్మి ,మహిళా రైతు విలియంకొండ**

## ధరణిని తీసేస్తే.. దళారుల దందే..



దీర్ఘకాలిక ఆలోచనలో భాగంగా భూ సమస్యలకు శాశ్వత సమస్య పరిష్కారం కావాలని సీఎం కేసీఆర్ సార్ ధరణి పేరుతో భూ రికార్డుల ప్రక్షాళనతో సంస్కరణలు తీసుకొచ్చారు. దీంతో పటేల్, పట్వారీ, రెవెన్యూ వ్యవస్థలో వీఆర్‌ఏ, వీఆర్‌వో, కంప్యూటర్ ఆపరేటర్ అంటూ దళారు లకు అడ్డంగా ముట్టే డబ్బుల నుంచి విముక్తి పొందవచ్చు. ధరణిని తీస్తే మళ్లీ దళారుల దందా ప్రారంభమవుతుంది. ప్రతి సర్వే నెంబర్‌లో ఉన్న భూమిని టాలీ చేసి ప్రతి రైతుకు సంబంధించిన భూములను భూ రికార్డు ప్రక్షాళన చేసి నూతన పాస్ పుస్తకం తెలంగాణ ప్రభుత్వం అందజేసింది. దీంతో రైతులు ఎలాంటి ఆందోళన లేకుండా, బ్యాంకు రుణం, రైతు బంధు వంటి పథకాలను వినియోగించుకొని లబ్ధి పొందుతున్నారు. ప్రశాంతంగా ఉన్న రైతులను చిన్నాభిన్నం చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తూ.. ధరణిని రద్దు చేస్తామని చెప్పడం సరైనదికాదు.. సీఎం కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే రైతులు బాగుపడుతారు.

**- నరేందర్ (రైతు), వీపనగండ్ల, గ్రామం, మండలం**

## అందరికీ లంచాలు ఇవ్వాల్సిందే..



ధరణిని తీసివేస్తే అంతరించి పోయిన పట్వారీలను మళ్లీ చూస్తామేమో అన్న అను మానం కల్గుతుంది. రెవెన్యూ పనులు పార దర్శకంగా ఉండాలన్న ఆకాంక్షతోనే సీఎం కేసీఆర్ వీఆర్వోలను తీసేశారు. దీంతో చాలా వరకు అవినీతి తగ్గిపో యింది. ఇక ధరణి విషయా నికొస్తే.. వారసత్వంగా వచ్చిన భూమిని పిల్లల పేరు మీద చేసుకోవాలంటే ఎంతో సులభమైన మార్గం ఇది. కాంగ్రెసోళ్లు కక్షతో దీన్ని తొలగిస్తే మళ్లీ పాత రోజులే వస్తాయి. కింది నుంచి పైవరకు అందరికీ లంచాలు ఇవ్వాల్సిందే. చట్టపరంగా అయ్యే పనికి అధికారుల చేతులు తడపకుండా నేరుగా రైతులకు లబ్ధి చేకూర్చేందుకు ధరణి పోర్టల్ ఎంతో ఉపకరిస్తున్నది. ధరణి రాకతో ఇప్పటికే అధికారుల పనితీరు లోనూ మార్పు వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాక ముందే ఇట్ల ఉంటే ఇక వస్తే ఎలా ఉంటుందో అర్థమవుతుంది. ఆ పార్టీ పాలనలో అన్నీ అరాచకాలే నడుస్తాయి. అవినీతి రాజ్యమేలుతుంది. సామాన్యుడు నానా అవస్థలు పడాల్సి వస్తుంది. ప్రజలకు ఉపయోగ పడే పనులు చేయాలి తప్ప, సంచలనాల కోసం ఒక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రద్దు చేస్తామనడం భావ్యం కాదు.

**-చిన్నయ్య, రంగాపురం, పెబ్బేరు మండలం**